# IMMANUEL BIBLE COLLEGE

CHRISTIANPET NIDUBROLU




మనము ఈ పాఠ్యాంశములోనికి వెళ్ళబోయే ముందు మనము ఉపవాసము ఎందుకు చేయవలెను? అని అడుగుదాము.

**యేసు అట్లు చేయమని చెప్పుచున్నాడు!**

మనము  తప్పక ఉపవాసము చేయవలెనని యేసు చెప్పియున్నాడు. దీనికిని అనగా ఉపవాసమునకును, పెండ్లి కుమారునికిన గల సంబంధమును క్రింది వచనములలో చూడగలము. **మార్కు 2:18-20. ఆంప్లిఫైడ్ బైబిల్ ప్రకారము :** "యోహాను శిష్యులను పరిసయ్యులును ఉపవాసము చేయుట కద్దు వారు వచ్చి యోహాను శిష్యులును పరిసయ్యుల శిష్యులును ఉపవాసము చేయుదురు గాని నీ శిష్యులు ఉపవాసము చేయరు; దీనికి హేతువేమని ఆయన నడుగగా యేసు పెండ్లికుమారుడు తనతో కూడా ఉన్న కాలమున పెండ్లి  ఇంటివారు ఉపవాసము చేయతగునా? పెండ్లికుమారుడు తమతోకూడా ఉన్నంతకాలము ఉపవాసము చేయతగదు గాని పెండ్లికుమారుడు వారియొద్దనుండి కొనిపోబడు దినములు వచ్చును; ఆ దినములలోనే వారు ఉపవాసము చేతురు" యోహాను శిష్యులును పరిసయ్యుల శిష్యులును ఉపవాసమును ఆచరించుచుండిరి. (కొంతమంది) వచ్చి - యోహాను శిష్యులును పరిసయ్యుల శిష్యులును పరిసయ్యుల శిష్యులును ఉపవాసము చేయుదురు గాని నీ శిష్యులు ఉపవాసమెందుకు చేయరు? దీనికి హేతువేమని ఆయననడుగగా యేసు **పెండ్లి కుమారుడు తమతో ఉన్న కాలమున పెండ్లి ఽఅతిధులు ఉపవాసము (తినకయు, త్రాగకయు  నుందురు) చేయతగునా?** పెండ్లి కుమారుడు తమతో ఉన్నంతకాలము ఉపవాసము చేయతగదు గాని **పెండ్లికుమారుడు వారియొద్దనుండి కొనిపోబడు దినములు వచ్చును; ఆ దినమున వారు ఉపవాసము చేతురు".**

**లూకా 5:33-35** "వారాయనను చూచుచు - యోహాను శిష్యులు తరచుగా ఉపవాస ప్రార్ధనలు చేయుదురు; అలాగే పరిసయ్యుల శిష్యులును చేయుదురు గాని, నీ శిష్యులు తిని త్రాగుచున్నారే అని చెప్పిరి. అందుకు యేసు- పెండ్లి కుమారుడు తమలో ఉన్నంతకాలము పెండ్లి ఇంటివారిచేత మీరు ఉపవాసము చేయింపగలరా? **పెండ్లికుమారుడు వారియొద్దనుండి కొనిపోబడు దినములు వచ్చును; ఆ దినములలో వారు ఉపవాసము చేతురని వారితో చెప్పెను".**

**మనమెట్లు ఉపవాసము చేయవలెను? తండ్రికి రహస్యముగా చేయవలెను.**

ఉపవాసమును ఎట్లు ఆచరింపవలెనో అనే అంశముపై యేసు కొన్ని సూచనలు ఇచ్చెను. **మత్తయి 6:16-18. ఆంప్లిఫైడ్ బైబిల్ ప్రకారము** : మీరు ఉపవాసము చేయునప్పుడు వేషధారులవలే దుఃఖముఖులై యుండకుడి, తాము ఉపవాసము చేయుచున్నట్లు మనుష్యులకు కనబడవలెనని వారు తమ ముఖములను వికారము చేసికొందురు. వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. ఉపవాసము చేయుచున్నట్టు **మనుష్యులకు కనబడవలెనని కాక, రహస్యమందున్న నీ తండ్రికి కనబడవలెనని, నీవు ఉపవాసము చేయుచున్నప్పుడు** నీ తల అంటుకొని, నీ ముఖమును కడుగుకొనుము. అప్పుడు రహస్యమందు చూచుచున్న నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును". "మీరెప్పుడు ఉపవాసముచేసినా వేషధారులవలే బావురుమనుచు దుఃఖముఖులై చింతింపకుడి. తాము ఉపవాసము చేయుచున్నట్లు మనుష్యులకు కనబడవలెనని వారు తమ ముఖములను వికారము చేసికొందురు, వారు ఇంతకుముపే తమ ఫలము సంపూర్ణముగా పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానెను. ఉపవాసము చేయుచున్నట్లు మనుష్యులకు కనబడవలెనని నీవు ఉపవాసము చేయునప్పుడు నీ తల పరిమళ భరితముగా అంటుకొని, నీ ముఖము కడుగుకొనుము. అప్పుడు రహస్యమందున్న తండ్రికి కనబడవలెనని నీవు ఉపవాసము చేయునప్పుడు నీ తల పరిమళ భరితముగా అంటుకొని, నీ ముఖము కడుగుకొనుము. అప్పుడు రహస్యమందు చూచుచున్న తంక&నీరడి నీకు బహిరంగముగా ప్రతిఫలమిచ్చును". తరువాత యేసుక్రీస్తు దీనిని సహాయము (ధర్మ కార్యము) చేయుటతో పోల్చియున్నాడు. మత్తయి 6:1లో "మనుష్యులకు కనబడవలెనని వారియెదుట మీ నీతి కార్యమలు చేయకుండ జాగ్రత్తపడుడి; లేనియెడల పరలోకమందున్న మీ తండ్రి యొద్ద మీరు ఫలము పొందరు".

ఆలాగుననే ప్రార్ధనతోను పోల్చియున్నాడు. దీనిని మనము మనుష్యులు చూడవలెనని చేయుటలేదు. మత్తయి 6:5-6. "మరియు మీరు ప్రార్ధన చేయునప్పుడు వేషధారులవలే ఉండవద్దు. మనుష్యులకు కనబడవలెనని సమాజ మందిరములలోను వీధుల మూలలోను నిలిచి ప్రార్ధన చేయుట వారికిష్టము. వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతొ చెప్పుచున్నాను. నీవు ప్రార్ధన చేయునప్పుడు నీ గదిలోనికి వెళ్ళి తలుపువేసి రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్ధన చేయుము, అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును".

**ఉపవాసము దేవునికే చెందాలి.**

జకర్యా 7:5లో "దేశపు జనులందరికిని యాజకులకును నీవీ మాటలు తెలియజేయవలెను. ఈ జరిగిన డెబ్బది సంవత్సరములు ఏటేట అయిదవ నెలను ఏడవ నెలను మీరు ఉపవాసముండి దుఃఖము సలుపుచు వచ్చినపుడు నాయందు భక్తిఇగియే ఉపవాసముంటారా?

**ఉపవాసము తగ్గింపును తెచ్చును**

**కీర్తనలు 35:13 ఆంప్లిఫైడ్ బైబిల్** ప్రకారము "వారు వ్యాధితో ఉన్నప్పుడు గోనెపట్ట కట్టుకొంటిని **ఉపవాసము చేత** నా ప్రాణమును ఆయాసపరుచుకొంటిని, అయినను నా ప్రార్ధన నా యెదలోనికే తిరిగి వచ్చియున్నది" "వారు వ్యాధితో నున్నప్పుడు గోనెపట్ట కట్టుకొంటిని. ఉపవాసము చేత నా ప్రాణమును (తగ్గించుకొంటిని) ఆయాసపరుచుకొంటిని.నాయెదపై నా తల వంచి ప్రార్ధించితిని" కనుక ఉపవాసము ఆత్మకు (మనస్సు, మనోభావాలకు, ఇచ్ఛలకు తగ్గింపును (బాధను) ఇచ్చును.

ఇటువంటిదే, కీర్తనలు 69:10లో కూడా చూడగలము. "ఉపవాసముండి నేను కన్నీరు విడువగా అది నాకు నిందాస్పదమాయెను". **ఆంప్లిఫైడ్ బైబిల్ ప్రకారము:** "ఉపవాసముండి, నన్ను నేను తగ్గించుకొని (ఆత్మను) కన్నీరు విడువగా, అది నాకు అవమానమును ఎగతాళియు ఆయెను".

లేవీ.కా॥ 23:27లో చూపబడినట్లు ఉపవాసము ద్వారా మన ఆత్మలను బాధపరుచుకొనడానికి, ప్రాయశ్చిత్తార్ధ దినమునకు సంబంధము కలదు. **లేవీ.కా. 23:27. ఆంప్లిఫైడ్ బైబిల్ ప్రకారము:** "**ఈ యేడవ నెల** పదియవ దినము పాపము నిమిత్తమైన ప్రాయశ్చిత్తార్ధ దినము; అందులో మీరు పరిశుద్ధ సంఘముగా కూడవలెను. మిమ్మును మీరు **దుఃఖపరచుకొని** యెహోవాకు హోమము చేయవలెను". "ఈ యేడవ నెల పదియవ దినము పాపము నిమిత్తమైన ప్రాయశ్చిత్తార్ధ దినము; అందులో మీరు పరిశుద్ధ సంఘముగా కూడుకొనవలెను. మిమ్మును మీరు (ఉపవాసము ద్వారా పశ్చాత్తాపమును వినయముతో) దుఃఖపరచుకొని యెహోవాకు **హోమము చేయవలెను.** యేడవ నెలలో గుడారముల పండుగను ఆచరింపవలసి యున్నది. దానిలోనికి సంఘము ఇంతకుమునుపే ప్రవేశించినది. ఇప్పుడు మనము ఒక్కొక్కరము మన జీవితాలను మరియు మనలను మనము దేవునికి అర్పించుకొనుచు సజీవ యాగమువలె నున్నాము.

**స్వస్థతను, చెరలోనుండి విడుదలను, దేవుడు తెచ్చునట్లు ఎదురు చూమట**

ఏదేని విషయమును గూర్చి దేవుడు మన విజ్ఞాపనలను వినవలెనని మనము ఆశించితే, ఆయన ఉద్దేశ్యముల నిమిత్తము మనము చేయునప్పుడు **ప్రార్ధన** మరియు **ఉపవాసములు** ఆయన దృష్టిని మనవైపు మరల్చుతాయి.

**2దిన.వృ. 7:14లో** మనకీలాగు చెప్పబడియున్నది. **"నా పేరు పెట్టబడిన నాజనులు తమ్మునుతాము తగ్గించుకొని ప్రార్ధన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల ఆకాశమునుండి నేను వారి ప్రార్ధనను విని, వారి పాపమును క్షమించి, వారి దేశమును స్వస్థపరుచుదును.**

నెహెమ్యా ప్రార్ధనతో ఈ విధముగా జరిగిన దానిని **నెహెమ్యా 1:3-11లో** చూడగలము. **"వారు చెరపట్టబడిన వారిలో** శేషించినవారు ఆ దేశములో **బహుగా శ్రమను, నిందను పొందుచున్నారు.** మరియు **యెరూషలేము యొక్క ప్రాకారము పడద్రోయబడినది; దాని గుమ్మములును అగ్నిచేత కాల్చబడినవని** నాతో చెప్పిరి. ఈ మాటలు వినినప్పుడు నేను కూర్చుండి యేడ్చి కొన్ని దినములు **దుఃఖముతో ఉపవాసముండి,** ఆకాశమందలి దేవుని యెదుట **విజ్ఞాపన చేసితిని.** ఎట్లనగా ఆకాశమందున్న దేవా, యెహోవా, భయంకరుడవైన గొప్ప దేవా, నిన్ను ప్రేమించి నీ ఆజ్ఞలను అనుసరించి నడుచువారిని కటాక్షించి వారితో నిబంధనను స్థిరపరచువాడా నీ చెవియొగ్గి నీ నేత్రములు తెరచి నీ సన్నిధిని దివారాత్రము నీ దాసులైన ఇశ్రాయేలీయుల పక్షముగా నేను చేయు ప్రార్ధన అంగీకరించుము. నీకు విరోధముగా పాపము చేసిన ఇశ్రాయేలు కుమారుల దోషమును నేను ఒప్పుకొనుచున్నాను. **నేనును నా తండ్రి యింటివారును పాపము చేసియున్నాము.** నీయెదుట బహు అసహ్యముగా ప్రవర్తించితిమి, నీ సేవకుడైన మోషేచేత నీవు నిర్ణయించిన ఆజ్ఞలనైనను కట్టడలనైనను విధులనైనను మేము గైకొనకపోతిమి. నీ సేవకుడైన మోషేతో నీవు సెలవిచ్చిన మాటను జ్ఞాపకము తెచ్చుకొనుము. అదేమనగా- మీరు అపరాధము చేసినయెడల జనులలోనికి మిమ్మును చెదరగొట్టుదును. అయితే **మీరు నావైపు తిరిగి**

**న ఆజ్ఞలను అనుసరించి నడిచిన యెడల** భూదిగంతముల వరకును మీరు తోలివేయబడినను **అక్కడనుండి సహా మిమ్మును కూర్చి నా నామము ఉంచుటకు నేను ఏర్పరచుకొనిన స్థలమునకు మిమ్మును రప్పించెదనని** నీవు సెలవిచ్చితివి గదా! చిత్తగించుము. నీవు, నీ మహాప్రభావమును చూపి, నీ బాహు బలముచేత విడిపించిన నీ దాసులగు నీ జనులు వీరే. యెహోవా చెవియొగ్గి **నీ దాసుడనైన నా మొఱ్ఱను ఆలకించి,** ఈ దినమందు దయచూపునట్లు అనుగ్రమించుమని నిన్ను బతిమాలుకొనుచున్నాను. దేవుడు నెహెమ్యా ప్రార్ధనను ఆలకించు ఇశ్రాయేలు వారిన **చెరలోనుండి విడుదల** చేసెను.

**దానియేలు 9:3-15లో** కూడా **చెరలోనుండి విడుదలను** మనము చూడగలము. “అంతట నేను గోనెపట్ట కట్టుకొని, ధూళి తలపైన వేసికొని **ఉపవాసముండి, ప్రార్ధన విజ్ఞాపనలు** చేయుటకై ప్రభువగు దేవుని యెదుట నా మనస్సును నిబ్బరముచేసికింటిని. నేను నా దేవుడైన యెహోవా యెదుట ప్రార్ధన చేసికొంటిని. నేను నా దేవుడైన యెహోవా యెదుట ప్రార్ధన చేసి యొప్పుకొన్నదేమనగా ప్రభువా, మహాత్మ్యము గలిగిన భీకరుడవగు దేవా, నా అజ్ఞలను అనుసరించి నడుచువారియెడల నీ నిమంధనను నీ కృపను జ్ఞాపకము చేయువాడా, మేమైతే **నీ దాసులగు ప్రవక్తలు** నీనామమును బట్టి మా రాజుకును మా యధిపతులకును మా పితరులకును యూదయ దేశ జనులందరినికిని చెప్పిన మాటలను ఆలకింనక నీ అజ్ఞలను, నీ **విధులను అనుసరించుట మాని, పాపులమును దుష్టులమునై చెడుతనమందు ప్రవర్తించుచు తిరుగుబాటు చేసినవారము.** ప్రభువా నీవే నీతిమంతుడవు; మేమైతే సిగ్గుచేత ముఖ వికారమునొందినవారము. **మేము నీమీద తిరుగుబాటు చేసితిమి;** దానినిబట్టి నీవు సకల దేశములకు మమ్మును తరిమితివి; యెరూషలేములోను, యూదయ దేశములోను, నివసించుచు స్వదేశ వాసులుగా ఉన్నట్టియు పరదేశ వాసులుగా ఉన్నట్టియు ఇశ్రాయేలీయులందరికిని మాకును ఈ దినమున ససిగ్గే తగియున్నది. ప్రభువా, నీకు **విరోధముగా తిరుగుబాటు చేసితిమి;** అయితే ఆయన కృపాక్షమాపణలు గల దేవుడైయున్నాడు. ఆయన **తన దాసులగు ప్రవక్తల ద్వారా మాకు అజ్ఞలు ఇచ్చి** వాటిని అనుసరించి నడుచుకొనవలెనని సెలవిచ్చెను గాని మేము మా దేవుడైన **యెహోవా మాట వినకపోతిమి. ఇశ్రాయేలీయులందరు నీ ధర్మశాస్త్రము నతిక్రమించి నీ మాట వినక తిరుగుబాటు చేసిరి.** మేము పాపము చేసితిమి గనుక నేను శపించెదనినీవు నీవు నీ దాసుడగు మోషే ధర్మశాస్త్రమందు ప్రమాణము చేసియున్నట్లు **ఆ శాపమును మామీద కుమ్మరించితివి.**

యెరూషలేములో జరిగిన కీడు మరి ఏ దేశములోనూ జరుగలేదు. ఆయన మామీదికిని, మాకు ఏలికలుగా ఉండు మా న్యాయాధిపతుల మీదికిని ఇంత గొప్ప కీడు రప్పించి, తాను చెప్పిన మాటలు నెరవేర్చెను. **మోషే ధర్మశాస్త్రమందు వ్రాసిన కీడంతయు మాకు సంబశించినను మేము మా చెడు నడవడి మానకపోతిమి. నీ సత్యమును అనుసరించి బుద్ధి తెచ్చుకొనునట్లు మా దేవుడైన యెహోవాను సమాధానపరచుకొనకపోతిమి. మేము మా దేవుడైన యెహోవా మాట వినలేదు గనుక ఆయన తన సమస్త కార్యముల విషయమై న్యాయస్థుడై యుండి సమయము కనిపెట్టి ఈ కీడు మామీదికి రాజేసెను.** ప్రభువా, మా దేవా, నీవు నీ బాహు బలము వలన నీ జనమును ఐగుప్తులోనుండి రప్పించుట వలన నీ జనమును ఐగుప్తులోనుండి రప్పించుట వలన ఇప్పటివరకు నీ నామమునకు ఘనత తెచ్చుకొంటివి **మేమైతే పాపము చేసి చెడు నడతలు నడచినవారము.**

దానియేలు తన వినయమంతటితో ఇతరులవైపు వేలుచూపించక తనను పాపము చేసిన వారితో కలుపుకొని **“మేము పాపము చేసిన వారము”** అని అనుచున్నాడు.

**దానియేలు 9:21-22** “నేను ఈలాగున యాటలాడుచు ప్రార్ధన చేయుచునుండగా మొదట నేను దర్శనమందు చూచిన అతి ప్రకాశమానుడైన గబ్రియేలను ఆ మనుష్యుడు సాయంత్రపు బలి అర్పించు సమయమున నాకు కనబడి నన్ను ముట్టెను. అతడు నాతో మాటలాడి ఆ సంగతి నాకు తెలియజేసి ఇట్లనెను.- దానియేలు, నీకు గ్రహింపశక్తి ఇచ్చుటకు నేను వచ్చితిని. **“దానియేలు ప్రార్ధనః దేవుడు గబ్రియేలుతో సమాధానమంపెను.**

**ఆలాగుననే నీతిమంతుని ప్రార్ధన ఎంతో ఉపయోగపడును. యాకోబు 5:16. ఆంప్లిఫైడ్ బైబిల్ ప్రకారము:** “మీ పాపములను ఒకనితో నొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థత పొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్ధన చేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలము గలదై యుండును. మీ పాపములను (తప్పిదములను, మీ తప్పటడుగులను, మీ నేరములను, పొరపాటులను) ఒకనితో నొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థత నొంది (మనస్సు, హృదయమందు, ఆత్మీయ భావనతో) బాగుపడునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్ధన చేయుడి. **నీతిమంతుని విజ్ఞాపన మనః పూర్వకమైనదై (హృదయపూర్వకముగా, నిరంతరము బహుబలము గలదై (తన పనియందు అత్యంత చురకుగలదై) యుండును”.**

**ప్రార్ధన ఉపవాసములు దేవుడు మన ప్రార్ధనలను ఆలకించి, తన ప్రజలను విమోచించునట్లు మార్గమును ఏర్పరచును.**

## నిజమైన ఉపవాసము

సత్యమైన ఉద్దేశ్యముల కొరకు ఉపవాసముండుట లేదని దేవుడు ఇశ్రాయేలు వారిని గద్దించెను. యెషయా 58:3-7. "మేము ఉపవాసముండగా నీవెందకు చూడవు? మేము మా ప్రాణములను ఆయాసపరచుకొనగా నీవెందుకు లక్ష్యపెట్టవు? అని అందురు. మీ ఉపవాస దినమున మీరు మీ వ్యాపారము చేయుదురు. మీరు మీ పనివారిచేత కఠినమైన పని చేయించుదురు. మీరు కలవరపడుచు వివాదము చేయుచు అన్యాయముగా గుద్దులాడుచూ ఉపవాసముందురు.

మీ కంఠధ్వని పరమున వినబడునట్లుగా మీరిప్పుడు ఉపవాసముండరు. అట్టి ఉపవాసము నాకనుకూలమా? మనుష్యుడు తన ప్రాణమును బాధపరుచుకొనవలసిన దినము అట్టిదేనా? ఒకడు జమ్మువలే తలవంచుకొని గోనెపట్ట కట్టుకొని బూడిద పరుచుకుని కూర్చుండుట ఉపవాసమా? అట్టి ఉపవాసము యెహోవాకు ప్రీతికరమని మీరనుకొందురా? దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు కాడిమాను మోకులు తీయుటయు బాధింపబడినవారిని విడిపించుటయు ప్రతి కాడిని విరుగగొటుటయు నేనేర్పరచుకొనిన ఉపవాసము గదా? నీ ఆహారము ఆకలిగొనిన వారికి పెట్టుటయు నీ రక్త సంబంధికి ముఖ ము తప్పింపకుండుటయు దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రములిచుప్చేటయు ఇదియే గదా నాకిష్టమైన ఉపవాసము! అంప్లిఫైడ్ బైబిల్ ప్రకారము: 58:6-7. "దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు కాడిమాను మోకులు తీయుటయు, బాధింపడిన వారిని విడిపించుటయు (వశపరచుకొను) ప్రతి కాడిని విరుగగొట్టుటయు నేనేర్పరచుకొనిన ఉపవాసము గదా? నీ ఆహారము ఆకలిగొనిన వారికి పెట్టుటయు దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రములిచ్చుటయు నీ రక్త సంబంధికి (అతని అవసరతలలో) ముఖము తప్పింపకుండుటయు ఇదియే గదా నాకిష్టమైన ఉపవాసము.

**ఇది ఉపవాసము యొక్క నిజ ఉద్ధేశ్యము.**

యెషయా 8:9 అంప్లిఫైడ్ బైబిల్ ప్రకారము : "అలాగున నీవు చేసినయెడల నీ వెలుగు వేకువ చుక్కవలే ఉదయంచును. స్వస్థత నీకు శీఘ్రముగా లభించును. నీ నీతి నీముందర నడుచును. యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలికాయును. అప్పుడు నీవు పిలువాగ యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలి కాయును. అప్పుడు నీవుపిలువగా యెహోవా ఉత్తరమిచ్చును. నీవు మొర్రపెట్టగా ఆయన నేనున్నాననును. ఇతరులను బాధించుటయు వ్రేలుపెట్టి చూపి చూపి తిస్కరించుటయు చెడ్డదానిని బట్టి మాటలాడుటయు నీవు మాని ఆశించినదానిని ఆకలిగొనినవానికిచ్చి శ్రమపడినవానిని తృప్తిపరచినయెడల చీకటిలో నీ వెలుగు ప్రకాశించును". అలాగున నీవు చేసిన యెడల, నీ వెలుగు వేకువ చుక్కవలే ఉదయించును. స్వస్థత (మునుపటి ఆరోగ్యము, నూతన జీవశక్తి) శీఘ్రముగా లభించును. నీ నీతి (నీ క్రమము, నీ న్యాయము, దేవునితో క్రమమైన నీ సంబంధము) నీముందర నీకు శాంతిని వృద్ధిని కలుగజేయుచు) నడుచును. యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలికాయును. అప్పుడు నీవు పిలువగా యెహోవా ఉత్తరమిచ్చును. నీవు మొర్రపెట్టగా ఆయన నేనున్నానెను. మీ మధ్యనుండి బాధించు కాడులను తీసివేసినయెడల (నీవు కనుగొనినప్పుడు) (విశ్వాసులవైపు, లేదా బాధింపబడినవారి వైపు) వ్రేలు పెట్టి చూపి తిరస్కరించుటయు ప్రతి విధమైన అసత్యము, కఠినమును, అవినీతిని, చెడ్డదానిని బట్టి మాటలాడుటయు మాని (మానవలెను)."

యెషయా 58:10-12- "ఆశించిన దానిని ఆకలిగొనిన వానికిచ్చి శ్రమపడినవానిని తృప్తిపరచిన యెడల చీకటిలో నీ వెలుగు ప్రకాశించును. అంధకారము నీకు మధ్యాహ్నమువలే నుండును. యెహోవా నిన్ను నిత్యము నడిపించును. క్షామ కాలమున ఆయన నిన్ను తృప్తిపరచి నీ యెమకలను బలపరచును. నీవు నీరు కట్టిన తోటవలెను ఎల్లప్పుడును ఉబుకుచుండు నీటి ఊటవలెను ఉండెదవు. పూర్వకాలమునుండి పాడైపోయిన స్థలములను నీ జనులు కట్టెదరు. అనేక తరముల క్రిందట పాడైపోయిన పునాదులను నీవు మరల కట్టెదవు. విరుగబడిన దానిని బాగుచేయువాడవనియు దేశములో నివసించునట్లుగా త్రోవలు సిద్ధపరచువాడవనియు నీకు పేరు పెట్టబడును". పునరుద్ధరణ జరుగును.

యెషయా 58:13-14- అంప్లిఫైడ్ బైబిల్ ప్రకారము : "నా విశ్రాంతి దినమున వ్యాపారము చేయకుండా నాకు ప్రతిష్టితమైన దినమని నీవు ఊరకుండిన యెడల విశ్రాంతి దినము మనోహరమైనదనియు యెహోవాకు ప్రతిష్టిత దినమనియు ఘనమైనదనియు అనుకొని దాని ఘనముగా ఆచరించిన యెడల నీకిష్టమైన పనులు చేయకయు వ్యాపారము చేయకయు లోక వార్తలు చెప్పుకొనకయు ఉండిన యెడల నీవు యెహోవా యందు ఆనందించెదవు. దేశము యొక్క ఉన్నత స్థలముల మీద నేను నిన్నెక్కించెదను. నీ తండ్రియైన యాకోబు స్వాస్థంయమును నీయనుభవములో ఉంచెదను. యెహోవా సెలవిచ్చిన మాట యిదే.

"నా విశ్రాంతి దినమున వ్యాపారము చేయకుండా నీ పాదమును త్రిప్పివేసిన యెడల నాకు ప్రతిష్టితమైన దినమని నీవు ఊరకుండిన యెడల విశ్రాంతి దినము (ఆత్మీయముగా) మనోహరమైనదనియు, యెహోవాకు ప్రతిష్టిత దినమనియు ఘనమైనదనియు అనుకొని దాని ఘనముగా ఆచరించిన యెడల నీకిష్టమైన పనులు చేయకయు (పనికిమాలిన) లోకవార్తలు చెప్పుకొనకయు వాటియందు ఆనందించకయు ఉండిన యెడల నీవు యెహోవాయందు ఆనందించుదవు. దేశము యొక్క ఉన్నత స్థలముల మీద నేను నిన్నెక్కించెదను. (నీకిచ్చెదనని వాగ్దానము చేసిన) నీ తండ్రియైన యాకోబు స్వాస్థ్యముతో నిన్ను పోషించెదను. యెహోవా సెలవిచ్చిన వాక్కు ఇదే".

ఎస్తేరు (యూదయ స్త్రీ) గ్రంథములో హామాను (ఒక విధమైన సాతానుడు, నాశనకారి) అను ఒక మనుష్యుని గూర్చి చదువుతాము. హామాను అను ఈ మనుష్యుడు, దేవుని ప్రజలను నాశనము చేయ తలంచినాడు. <u>ఎస్తేరు 3:5-9</u> "మొర్దెకై వంగకయు, నమస్కరింపకయు నుండుట <u>హామాను</u> చూచినప్పుడు బహుగా కోపగించి మొర్దెకై ప్రాణము మాత్రము తీయుట స్వల్పకార్యమని యెంచి, మొర్దెకై యొక్క జనులు ఎవరైనది తెలిసికొని అహష్వేరేషు యొక్క రాజ్యమందంతటనుండు మొర్దెకై స్వజనులకు **<u>యూదులనందరిని సంహరించుటకు ఆలోచించెను.</u>** రాజైన అహష్వేరోషు యొక్క యేలుబడియందు పండ్రెండవ సంవత్సరమున నీసాను మాసమున అనగా ప్రథమ మాసమున వారు హామాను ఎదుట పూరు, అనగా చీకటి దినదినమునకును నెల నెలలకును అదారు అను పంన్రెండవ నెలవరకు వేయుచు వచ్చిరి. అంతట హామాను అహష్వేరోషుతో చెప్పినదేమనగా- మీ రాజ్య సంస్థానములన్నిటి యందుండు జనులలో ఒక జాతివారు చెదరియున్నారు; వారి విధులు సకల జనులు విధులకు వేరుగా ఉన్నవి; వారు రాజుయొక్క ఆజ్ఞలను గైకొనువారు కారు, కాబట్టి వారిని ఉండనిచ్చుటకు రాజునకు ప్రయోజనకరము కాదు. రాజునకు సమ్మతియైతే వారు **<u>హతము చేయబడునట్లును,</u>** నేను ఆ పని చేయువారికి ఇరువది వేల మణుగుల వెండిని రాజుయొక్క ఖజానాలో ఉంచుటకు తూచి అప్పగించునట్లును **<u>చట్టము పుట్టించుమనగా..."</u>**

తరువాత ఏమి జరిగినది? **<u>ఎస్తేరు మొర్దెకైనకు యూదా జనులందరిని ఉపవాసముండి ప్రార్థించుమని ఆజ్ఞాపించినది.</u>** అందువలన యూదులకు వ్యతిరేకముగా పన్నబడిన పన్నాగమును రాజునకు వివరించుటకు అనుమతి లభించునట్లు వారిని ఉపవాసముండి ప్రార్థించుమనెను. **<u>ఎస్తేరు 4:16-</u>**"నీవు పోయి షూషను నందు కనబడిన యూదులనందరిని సమాజ మందిరమునకు సమకూర్చి **<u>నా నిమిత్తము ఉపవాసముండి మూడు దినములు అన్నపానములు చేయకుండుడి; నేనును నా పనికత్తెలును కూడా ఉపవాసముందుము;</u>** ప్రవేశించుట న్యాయ వ్యతిరిక్తముగా నున్నను నేను రాజునొద్దకు ప్రవేశించుదును; నేను నశించిన నశించెదను".

ఉపవాస ప్రార్థన ఫలితమేమి? ఎస్తేరు, మొర్దెకై, మరియు జనులందరి ఉపవాస ప్రార్థనల వలన దుష్టపన్నాగము నుండి విమోచనము కరిగి, రాజమందిరములో, రాజ సముఖమునందు విజ్ఞాపన చేయుటకు ఎస్తేరునకు మార్గమేర్పడినది. **<u>ఎస్తేరు 5:3- "రాజు- రాణియైన ఎస్తేరూ, నీకేమి కావలెను? నీ మనవి ఏమిటి? రాజ్యములో సగము మట్టుకు నీకనుగ్రహించెదనని ఆమెతో చెప్పగా (చెప్పెను). ఎస్తేరు 5:4-8.</u>** "ఎస్తేరు రాజునకు9 యుక్తముగా తోచిన యెడల నేను రాజుకొరకు సిద్ధము చేయించిన విందునకు రాజువైన తామును హామానును నేడు రావలెనని కోరుచున్నానని ప్రత్యుత్తరమిచ్చెను. ఎస్తేరు మాట ప్రకారముగా జరుగునట్లు హామాను చేయవలయునని త్వరపెట్టుమనిరాజు సెలవియ్యగా రాజును హామానును ఎస్తేరు చేయించిన విందునకు వచ్చిరి. **<u>రాజు ద్రాక్షారసపు విందునకు కూర్చుండి ఎస్తేరును చూచి నీ కోరిక యేమిటి? అది నీకనుగ్రహింపబడును, నీ మనవి ఏమిటి? అది రాజ్యములో సగము మట్టుకైనను చేయబడునని</u>** చెప్పగా ఎస్తేరు ఈలాగు ప్రత్యుత్తరమిచ్చెను. రాజవైన తమ దృష్టికి నాయెడల దయకలిగి నా మనవి చొప్పునను నీ కోరిక చొప్పునను జరిగించుట రాజవైన తమకు అనుకూలమైతే రాజవైన తామును హామానును మీ నిమిత్తము నేను చేయింపబోవు విందునకు రావలెను. రాజవైన తాము చెప్పినట్లు రేపటి దినమున నేను చేయుదును; ఇదే నా మనవియు నా కోరికయు ననెను".

**<u>ఎస్తేరు 7:2'- "రాజు- ఎస్తేరు రాణీ, నీ విజ్ఞాపన ఏమిటి? అది నీకనుగ్రహింపబడును. నీ మనవి ఏమిటి? రాజ్యములో సగము మట్టుకైనను నీకనుగ్రహించెదనని రెండవనాడు ద్రాక్షారసపు విందులో</u>** ఎస్తేరుతో అనెను.

**<u>ఇవి అద్భుతమైన వాగ్దానములు.</u>**

<u>ఎస్తేరు 8:3-8</u> "మరియు ఎస్తేరు రాజు ఎదుట మనవి చేసికొని అతని పాదములమీద పడి, అగాగీయుడైన హామాను చేసిన కీడును అతడు యూదులకు విరోధముగా తలంచిన యోచనను వ్యర్థపరచుడని కన్నీళ్లతో అతని వేడుకొనగా రాజు బంగారు దండమును ఎస్తేరు తట్టు చాపెను. ఎస్తేరు లేచి రాజు ఎదుట నిలిచి రాజవైన తమకు సమ్మతియైన యెడలను తమ దృష్టికి నేను దయపొందినదాననై రాజవైన తమయెదుట ఈ సంగతి యుక్తముగా తోచిన యెడలను తమ దృష్టికి నేను ఇంపైన దాననైన యెడలను, రాజవైన తమ సకల సంస్థానములలోనుండు

యూదులను నాశనము చేయవలెనని హమ్మెదాతా కుమారుడైన అగాగీయుడగు హామాను వ్రాయించిన తాకీదుల చొప్పున జరుగకుండునట్లు వాటిని రద్దుచేయుటకు ఆజ్ఞ ఇయ్యుడి. **నా జనుల మీదికి రాబోవు కీడును, న వశము యొక్క నాశనమును చూచి నేను ఏలాగు సహింపగలనని మనవి చేయగా రాజైన అహష్వేరోషు రాణియైన ఎస్తేరునకును యూదుడైన మొర్దెకైకిని ఈలాగు సెలవిచ్చెను. హామాను ఇంటిని ఎస్తేరుకిచ్చియున్నాను; అతడు యూదులను హతము చేయుటకు ప్రయత్నించినందున అతడు ఉరి కొయ్య మీద ఉరి తీయబడెను. అయితే రాజుపేరిట వ్రాయబడి రాజు ఉంగరముతో ముద్రింపబడిన తాకీదును ఏ మానవుడును మార్చజాలడు; కాగా మీకిష్టమైనట్లు మీరు రాజునైన నా పేరిట యూదుల పక్షమున తాకీదు వ్రాయించి రాజు ఉంగరముతో దాని ముద్రించుడి".**

దానియొక్క ఫలితము ఎస్తేరు 8:16 "మరియు యూదులకు క్షేమమును ఆనందమును సంతుష్టియు ఘనతయు కలిగెను". **ఉపవాసము దేవుని యొక్క తీర్పునుండి  విడుదల తెచ్చును.** నీనివే పట్టణ విషయములో చూడగలము. **యోనా 3:1-10** "అంతట యెహోవా వాక్కు రెండవ మారు యోనాకు ప్రత్యక్షమై సెలవిచ్చినదేమనగా నీవు లేచి నీనివే మహాపురమునకు పోయి నేను నీకు తెలియజేయు సమాచారము దానికి ప్రకటన చేయుము. కాబట్టి యోనా లేచి యెహోవా సెలవిచ్చిన ఆజ్ఞ ప్రకారము నీనివె పట్టణమునకు పోయెను. నీనివె పట్టణము దేవుని దృష్టికి గొప్పదై మూడు దినముల ప్రయాణమంత పరిమాణము గల పట్టణము. యోనా ఆ పట్టణములో ఒక దిన ప్రయాణమంత దూరము సంచరించుచు **ఇక నలువది దినములకు నీనివె పట్టణము నాశనమగునని ప్రకటన చేయగా నీనివె పట్టణపువారు దేవునియందు విశ్వాసముంచి ఉపవాస దినము చాటించి, ఘనులేమి అల్పులేమి అందరును గోనెపట్ట కట్టుకొనిరి.** ఆ సంగతి నీనివె రాజునకు వినబడినప్పుడు అతడును తన సింహాసనము మీదనుండి దిగి, తన రాజవస్త్రములు తీసివేసి గోనెపట్ట కట్టుకొని బూడిదెలో కూర్చుండెను. మరియు రాజైన తానును ఆయన మంత్రులును ఆజ్ఞ ఇయ్యగా **ఒకవేళ దేవుడు మనస్సు త్రిప్పుకొని పశ్చాత్తాప్తుడై మనము లయము కాకుండా తన కోపాగ్ని చల్లార్చుకొనును గనుక మనుష్యులు ఏదియు పుచ్చుకొనకూడదు, పశువులు గాని యెద్దులు గాని గొర్రెలు గాని మేత మేయకూడదు, నీళ్ళు త్రాగకూడదు, మనుష్యులందరు తమ దుర్మార్గములను విడిచి తాము చేయు బలాత్కారమును మానివేయవలెను.** మనుష్యులేమి పశువులేమి సమస్తమును వేడుకొనవలెను. **జనులు మనఃపూర్వకముగా దేవుని వేడుకొనవలెను** అని దూతలు నీనివె పట్టణములో చాటించి ప్రకటన చేసిరి. **నీనివె వారు తమ చెడు నడతలను మానుకొనగా వారు చేయుచున్న క్రియలను దేవుడు చూచి పశ్చాత్తాప్తుడై వారికి చేయుదునని తాను మాట ఇచ్చిన కీడు చేయక మానెను".**

రాజైన ఆహాబు విషయములో **1రాజులు 21:27-29లో** దేవుని తీర్పు ఈ విధముగా వచ్చుచున్నది. "ఆహాబు ఆ మాటలు విని తన వస్త్రములను చింపుకొని ఉపవాసముండి, గోనెపట్టమీద పరుండి వ్యాకులపడుచుండగా యెహోవా వాక్కు తిష్బీయుడైన ఏలీయాకు ప్రత్యక్షమై ఈలాగు సెలవిచ్చెను. ఆహాబు **నాకు భయపడి వినయముగా ప్రవర్తించుట చూచితివా? నాకు భయపడి అతడు వినయముగా ప్రవర్తించుట** చేత ఆ అపాయము అతని కాలమునందు సంభవింపకుండ ఆపి, అతని కుమారుని  కాలమునందు అతని కుటుంబీకుల మీదికి దాని రప్పించెదను. దేవుడు ప్రార్థనలకు,ఉపవాసములకు అవి అపవిత్రమైన ఉద్ధేశ్యముతో జరుపబడినప్పుడు తప్పక జవాబిచ్చును.

**యోవేలు గ్రంథమందు 1:14లో** ఇటువంటి సంఘటననే దేవుని ప్రజల విషయములో మనము చూడగలము. **"ఉపవాస దినము ప్రతిష్ఠించుడి** వ్రత దినము ఏర్పరచుడి. యెహోవాను బతిమాలుకొనుటకై పెద్దలను దేశములోని జనులందరిని మీ దేవుడైన యెహోవా మందిరములో సమకూర్చుడి" మరియు **యోవేలు 2:12-17లో** "ఇప్పుడైనను మీరు **ఉపవాసముండి** కన్నీరు విడుచుచు దుంఖించుచు **మనఃపూర్వకముగా తిరిగి నాయొద్దకు రండి.** ఇదే యెహోవా వాక్కు. మీ దేవుడైన యెహోవా కరుణా వాత్సల్యములు గలవాడును, శాంతమూర్తియు అత్యంత కృపగలవాడునై యుండి, తాను చేయనుద్ధేశించిన కీడును చేయక పశ్చాత్తాపపడును గనుక మీ వస్త్రములను కాక మీ హృదయములను చింపుకొని ఆయనతట్టు తిరుగుడి. ఒకవేళ ఆయన మనస్సు త్రిప్పుకొని పశ్చాత్తాపపడి మీ దేవుడైన యెహోవాకు తగిన నైవేద్యమును పానార్పణమును మీకు దీవెనగా అనుగ్రమించును. అనుగ్రహింపడని ఎవడు చెప్పగలడు? **సీయోనులో బాకా ఊదుడి;** ఉపవాస దినము ప్రతిష్టించుడి, వ్రత దినము నియమించి ప్రకటన చేయుడి; పెద్దలను పిలువనంపుడి, చిన్నవారిని స్తన్యపానము చేయు బిడ్డలను తోడుకొని రండి, పెండ్లికుమారుడు అంతఃపురములోనుండి **పెండ్లికుమార్తె గదలోనుండియు రావలయును. యెహోవాకు పరిచర్య చేయు యాజకుల మంటపమునకును బలిపీఠమునకును మధ్య నిలువబడి కన్నీరు విడుచుచు** - యెహోవా నీ జనుల యెడల జాలి చేసుకొని, అన్యజనులు వారిమీద ప్రభుత్వము చేయునట్లు వారిని అవమానమున కప్పగింపుము; లేనియెడల అన్యజనులు వారి దేవుడు ఏమాయెనందురు గదా అని వేడుకొనవలెను". (మత్తయి 6:6 "నీవు ప్రార్థన చేయునప్పుడు **నీ గదిలోనికి వెళ్ళి** తలుపు వేసి రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థన చేయుము; అప్పుడు రహస్యమందు చూచు **నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును).**

**దిశా నిర్దేశం కొరకు ఉపవాసము**

అపొ॥ కా॥లలోనే దిశా నిర్ధేశం కొరకు కొర్నేలి ఉపవాసముండి ప్రార్ధించెనని మనము తెలుసుకొంటాము. **అపొ.కా. 10:1-2-** "ఇటలీ పటాలమనబడిన పటాలములో శతాధిపతియైన కొర్నేలి అను భక్తిపరుడొకడు కైసరయలో ఉండెను. అతడు తన యింటివారందరితోను కూడా దేవునియందు భయభక్తులు గలవాడైయుండి, ప్రజలకు బహుధర్మము చేయుచు ఎల్లప్పుడును దేవునికి ప్రార్ధన చేయువాడు". **అపొ॥కా. 10:30-31** "అందుకు కొర్నేలి- నాలుగు దినముల క్రిందట పగలు మూడు గంటలు మొదలుకొని ఈ వేళ వరకు నేను ఇంట ప్రార్ధన చేయుచుండగా ప్రకాశమానమైన వస్త్రములు ధరించిన వాడొకడు నాయెదుట నిలిచి, కొర్నేలి నీ ప్రార్ధన వినబడెను, నీ ధర్మ కార్యములు దేవుని సముఖమునందు జ్ఞాపకముంచబడియున్నవి". దేవుడు మన ప్రార్ధనలను వింటాడు, మన ఉపవాసమును దృష్టించుతాడు. తరువాత మనకు జవాబిచ్చును. సముద్రములోనుండి విమోచన, రక్షణల కొరకు ఉపవాసము.

**అపొ॥కా॥ 27:33** "తెల్లవారు చుండగా పౌలు పదునాలుగు దినములనుండి మీరేమియు పుచ్చుకొనక **ఉపవాసముతో** కనిపెట్టుకొనియున్నారు. గనుక ఆహారము పుచ్చుకొనుడని మిమ్మును వేడుకొనుచున్నాను. ఇది మీ ప్రాణరక్ష ణకు సహాయమగును. మీలో ఎవని తలనుండి ఒక వెంట్రుకయైనను నశింపదని చెప్పుచు ఆహారము పుచ్చుకొనడని అందరిని బతిమాలెను". కనుక ఉపవాసము సముద్రములోనుండి విమోచనను రక్షణను తెచ్చెను.

నలభై పగళ్ళు నలభై రాత్రులు ఉపవాసమాచరించుట నలభై పగళ్ళు నలభై రాత్రులు ఉపవాసమాచరించినవారు ముగ్గురు మనుష్యులు కలరు.

మోషే దీనిని రెండుమారులు ఆచరించెను. ఒకసారి ధర్మశాస్త్ర పలకలను గూర్చి ఆచరించెను. ద్వితి.కా. 9:9. " ఆ రాతి పలకలు, అనగా యెహోవా మీతో చేసిన నిబంధన సంబంధమైన పలకలను తీసికొనుటకు నేను కొండెక్కినప్పుడు, **అన్నపానములు మాని ఆ కొండమీద నలువది పగళ్ళు నలువది రాత్రులుంటిని.** మరియు రెడవసారి జనుల పాపమును గూర్చి ద్వితి.కా. 9:18. "మీకు యెహోవా దృష్టికి ఆ చెడు నడత నడిచి చేసిన మీ సమస్త పాపముల వలన ఆయనకు కోపము పుట్టింపగా చూచి, **మునుపటివలే నేను యెహోవా సన్నిధిని సాగిలపడితిని** (నలువది పగళ్ళు, నలువది రాత్రులు సాగిలపడితిని)".

సాతానుని అరణ్యములో ఎదుర్కొనుటకు ముందు యేసుకూడా ఈ విధముగానే ఉపవాసమాచరించెను. **లూకా 4:1-2.** "యేసు పరిశుద్ధాత్మ పూర్ణుడై యోర్దాను నదినుండి తిరిగి వచ్చి, నలువది దినములు ఆత్మచేత అరణ్యములో నడిపింపబడి అపవాది చేత శోధింపబడుచుండెను. ఆ దినములలో ఆయన ఏమియు తినలేదు అవి తీరిన తరువాత ఆయన ఆకలిగొనగా..." దేవుని యొద్దనుండి దిశానిర్ధేశం కొరకు ఏలియా నలభై పగళ్ళు నలభై రాత్రులు ఉపవాసముండెను. **1రాజులు 19:8.** 'అతడు లేచి భోజనము చేసి **ఆ భోజనపు బలము చేత నలువది రాత్రింబగళ్ళు ప్రయాణము చేసి,** దేవుని పర్వతమని పేరుపెట్టబడిన హోరేబునకు వచ్చి అచ్చట ఉన్న యొక గుహలో బస చేసెను.

పౌలుకూడా తరచూ ఉపవాసము చేసేవాడని మనకు తెలుసు. 2కొరింధి 6:5 '2దెబ్బలయందును చెరసాలలోను అల్లరులలోను ప్రయాసములలోను జాగరములోను, **ఉపవాసములోను..**" **2కొరింథి 11:27-** "ప్రయాసలతోను, కష్టములతోను తరచుగా జాగరణములతోను, ఆకలిదప్పులతోను, **తరచుగా ఉపవాసముతోను**, చలితోను, దిగంబరత్వములోతను ఉంటిని". **కనుక ఉపవాసమెందుకు? ఉపవాసము మనకు మార్గమేర్పరచును! ఆమేన్.**

